నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
08.
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
17 జనవరి 2024
పేజీలు 8

### టేలర్ స్విఫ్ట్

అమెరికాకు చెందిన ప్రముఖ నటి, గాయని, రచయిత్రి టేలర్ స్విఫ్ట్ 2023కు టైమ్ మ్యాగజీన్ పర్సన్ ఆఫ్ ది ఇయర్‌గా డిసెంబర్ 5న ఎంపికయ్యారు. ఇందుకు నిర్వహించిన పోటీలో ఫైనల్‌కు బార్బీ, కింగ్ చార్లెస్-3, ఓపెన్ ఏఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సామ్ ఆల్ట్‌మన్ వంటి తొమ్మిది మంది ప్రముఖుల నుంచి టేలర్ స్విఫ్ట్ విజేతగా నిలిచారు. ఆమెపై ఆదరణ దశాబ్దాల నుంచి ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతుందని టైమ్ మ్యాగజీన్ వ్యాఖ్యానించింది.

## అంతర్జాతీయం

### యునెస్కోకు భారత్ నాయకత్వం



- ఐక్యరాజ్య సమితి విద్య, వైజ్ఞానిక సాంస్కృతిక (యునెస్కో) సంస్థ 46వ సమావేశం భారత్‌లో జరగనుంది. ఈ సమావేశం జూలై 21 నుంచి 31 వరకు న్యూఢిల్లీలో నిర్వహించనున్నారు. యునెస్కోకు భారత్ తరఫున శాశ్వత రాయబారిగా ప్రస్తుతం విశాల్ వీ శర్మ విధులు నిర్వర్తిస్తున్నారు. గతేడాది 45వ సమావేశం సౌదీ అరేబియాలోని రియాద్‌లో నిర్వహించారు.

### డిజిటల్ వాణిజ్యం

- ఆన్‌లైన్‌లో వస్తువులు, సేవలు కొన్నప్పుడు, వాటిని భౌతికంగా ఇచ్చారా లేక డిజిటల్ రూపంలో అందిందా అనే విషయంపై ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంక్, ప్రపంచ వాణిజ్య సంస్థ, ఓఈసీడీ, యూఎన్‌సీటీఏడీ సంయుక్తంగా అధ్యయనం చేసి నివేదికను రూపొందించాయి. అంటే వస్తువు కొంటే, భౌతికంగా ఇంటికి పంపిస్తారు లేదా సేవను కొన్నప్పుడు డిజిటల్ పద్ధతిలోనే ఇస్తారు (ఉదాహరణకు ఆన్‌లైన్ క్లాసులు), వీటి అమ్మకాలు 2005 నుంచి 2022 మధ్య డిజిటల్ వాణిజ్యం ఏటా 8.1% పెరిగిందని నివేదిక పేర్కొంది.

### పెరిగిన నిరుద్యోగిత రేటు

- ప్రపంచ నిరుద్యోగిత రేటు 2024లో 5.2% పెరిగిందని అంతర్జాతీయ కార్మిక సంస్థ తాజా నివేదికలో పేర్కొంది. అభివృద్ధి చెందిన దేశాల్లో ఉద్యోగాల కల్పన మందగించడంతో ఈ పరిస్థితి తలెత్తిందని వెల్లడించింది. ఆయా దేశాలు ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించాలని సూచించింది.

### శ్రీలంకలో ఐఐటీ మద్రాస్



- ఐఐటీ మద్రాస్ క్యాంపస్‌ను శ్రీలంకలోని క్యాండీలో ఏర్పాటు చేశారు. ఇదివరకే ఐఐటీ మద్రాస్ శాఖను టాంజానియాలోని జాంజిబార్‌లో నెలకొల్పారు. ఈ ఐఐటీకి ప్రీతి అఘాలయం నేతృత్వం వహిస్తున్నారు. ఒక ఐఐటీకి సారథ్యం వహిస్తున్న తొలి మహిళ ఆమె.

### హరిత ఇంధనాల కూటమి

- పర్యావరణ పరిరక్షణకు హరిత ఇంధనాల భారత కూటమిని డెన్మార్క్ దేశం ఏర్పాటు చేసింది. కార్బన్ తటస్థత సాధించడమే ఈ కూటమి లక్ష్యం.


### గ్రాఫీన్ సెమీకండక్టర్

- ప్రపంచంలోనే తొలిసారిగా గ్రాఫీన్‌తో సెమీ కండక్టర్‌ను జార్జియా దేశానికి చెందిన శాస్త్రవేత్తలు తయారు చేశారు.

### వేడి సంవత్సరం

- 2023 అత్యంత వేడి సంవత్సరం అంటూ కొపర్నికస్ క్లైమేట్ చేంజ్ సర్వీస్ అనే సంస్థ నివేదికను విడుదల చేసింది. గడిచిన లక్ష సంవత్సరాల్లో పెరగనంత స్థాయికి ఉష్ణం పెరిగిందని వెల్లడించింది. పర్యావరణ మెరుగు కోసం తగిన సలహాలు సూచనలు ఇవ్వాలంటూ యూరోపియన యూనియన్ ఏర్పాటు చేసిన సంస్థే కొపర్నికస్ క్లైమేట్ చేంజ్.

### అల్వారో



- 2024లో తొలి తుఫాన్ అల్వారో. మడగాస్కర్‌లోని మొరొంబెలో వచ్చింది. దీనికి అల్వారో అని పేరుపెట్టిన దేశం మొజాంబిక్.

## వార్తల్లో వ్యక్తులు

### ఇంద్రమణి పాండే



- బంగ్లాదేశ్‌లోని ఢాకా కేంద్రంగా పనిచేసే బిమ్‌స్టెక్‌కు సెక్రటరీ జనరల్‌గా భారత్‌కు చెందిన ఇంద్రమణి పాండే నియమితులయ్యారు. భూటాన్‌కు చెందిన టెంజిన్ లెక్‌ఫెల్ మూడేళ్ల పదవీ కాలం ముగియడంతో ఆయన స్థానంలో ఇంద్రమణి పాండే బాధ్యతలు నిర్వర్తించనున్నారు.

### సెంథిల్ పాండియన్

- జెనీవా కేంద్రంగా పనిచేసే ప్రపంచ వాణిజ్య సంస్థలో భారత్ తరఫున శాశ్వత రాయబారిగా సెంథిల్ పాండియన్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆ పదవిలో బ్రజేంద్ర నవనీత్ ఉన్నారు. ఈ ఏడాది మార్చి 31 వరకు ఆయన కొనసాగుతారు.

### షేక్ హసీనా

- వరుసగా అయిదోసారి బంగ్లాదేశ్ ప్రధానిగా షేక్ హసీనా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఎన్నికలను ప్రతిపక్షాలు బహిష్కరించడంతో గెలుపు సులభంగానే దక్కింది. అవామీ లీగ్ పార్టీకి షేక్ హసీనా ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

### గాబ్రియల్

- గాబ్రియల్ అట్టల్ ఫ్రాన్స్ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. ఆయన వయస్సు కేవలం 34 సంవత్సరాలు. ఆయన ఆ దేశానికి ప్రధాని అయిన వారిలో అత్యంత పిన్న వయస్కుడు.

## అవార్డులు

### నృత్య కళానిధి

- మ్యూజిక్ అకాడమీ 17వ నృత్య ఉత్సవంలో ప్రముఖ నృత్యకారిణి వసంత లక్ష్మీనరసింహాచారికి 'నృత్య కళానిధి' అవార్డును ఇచ్చారు.

### కువెంపు పురస్కారం

- 2023 కువెంపు రాష్ట్రీయ పురస్కారానికి ప్రముఖ రచయిత శిర్షెందు ముఖోపాధ్యాయం ఎంపికయ్యారు.

### అర్జున అవార్డు

- గుర్రపు స్వారీకి చెందిన క్రీడాకారిణి దివ్యకృతి సింగ్‌కు అర్జున అవార్డు అందుకున్నది. ఆమె రాజస్థాన్ నుంచి ఈ అవార్డును పొందిన తొలి క్రీడాకారిణి.

## తెలంగాణ

### రాజేంద్రనగర్ ఠాణా

- 2023లో ఉత్తమ ప్రతిభ చూపిన పోలీస్ స్టేషన్లలో తొలి స్థానంలో రాజేంద్రనగర్‌లోని ఠాణా నిలిచింది. దేశ వ్యాప్తంగా 17 వేల పోలీస్ స్టేషన్లు పోటీపడ్డాయి.




### ఖగోళ పరిశోధన కేంద్రం

- హైదరాబాద్‌లో ఖగోళ శాస్త్ర పరిశోధన కేంద్రం ఏర్పాటు కానుంది. ఇస్రో సమాచార, సాంకేతిక సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం దీన్ని ఏర్పాటు చేయనున్నారు.

### టీఎస్‌పీఎస్సీ


- తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, సభ్యులు సత్యనారాయణ, కారం రవీందర్ రెడ్డి, బండి లింగారెడ్డిల రాజీనామాకు గవర్నర్ ఆమోదం తెలిపారు.

### హామీల అమలుకు కమిటీ

- ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో ఒక కమిటీని, ధరణి పోర్టల్‌పై భూపరిపాలన ప్రధాన కమిషనర్ నవీన్ మిట్టల్ కన్వీనర్‌గా మరో కమిటీని ఏర్పాటు చేశారు.

## ముఖ్యమైన రోజులు

### జనవరి 12




- స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఆగస్టు 12 అంతర్జాతీయ యువజన దినోత్సవం.

### జనవరి 11

- జాతీయ మానవ అక్రమ రవాణా అవగాహన రోజుగా నిర్వహిస్తారు. రాజ్యాంగంలో మానవ అక్రమ రవాణాను ఆర్టికల్ 23 ప్రకారం నిషేధించారు.

### జనవరి 10

- అంతర్జాతీయ హిందీ దినోత్సవం. జాతీయ హిందీ దినోత్సవంగా సెప్టెంబర్ 14.

### జనవరి 9

- ప్రవాస భారతీయ దినోత్సవం. భారత సంతతి వ్యక్తులు, ప్రవాస భారతీయులు దేశానికి చేసిన/చేస్తున్న సేవలను స్మరించుకొనేందుకు ఉద్దేశించి నిర్వహిస్తున్నారు.

## జాతీయం

### శిండే వర్గానిదే శివసేన

- శివసేన చీలిక అంశం కొలిక్కి వచ్చింది. ప్రస్తుత మహారాష్ట్ర ముఖ్యమంత్రి శిండే నేతృత్వంలోని వర్గమే అసలైన శివసేనగా ఆ రాష్ట్ర శాసన సభ స్పీకర్ రాహుల్ సర్వేకర్ తేల్చారు. ఉద్ధవ్ థాక్రేను విభేదిస్తూ వెళ్లిన శిండే పక్షానికే మెజార్టీ ఉందంటూ స్పీకర్ పేర్కొన్నారు.

### డెజర్ట్ సైక్లోన్

- భారత్, యూఏఈ ఉమ్మడి సైనిక విన్యాసాలను 'డెజర్ట్ సైక్లోన్-2024' పేరుతో జనవరి 2 నుంచి 15 వరకు రాజస్థాన్‌లో నిర్వహించారు.



### బిల్కిస్ బానో కేసు

- గుజరాత్‌లో జరిగిన ఈ సంఘటనకు సంబంధించి సుప్రీంకోర్టు సంచలన తీర్పును ఇచ్చింది. ఈ కేసులో నేరం నిరూపణ అయి శిక్షను అనుభవిస్తున్న వారికి పెట్టిన క్షమాభిక్ష చెల్లదని పేర్కొంది. మొత్తం 11 మంది రెండు వారాల్లో లొంగిపోవాలని ఆదేశించింది.

### పృథ్వీ

- వాతావరణం, సముద్రాలు, భూగోళం, క్రైయో స్పియర్‌లను పరిశీలించడానికి పృథ్వీ పథకాన్ని అమలు చేయాలని కేంద్ర క్యాబినెట్ నిర్ణయించింది. భూ శాస్త్ర విజ్ఞాన మంత్రిత్వ శాఖ దీన్ని చేపడుతుంది. 2021-26 మధ్య కాలంలో ఈ పథకం అమలుకు రూ.4797 కోట్లు వెచ్చించనున్నారు. ఇప్పటికే అమలవుతున్న అయిదు ఉప పథకాలు పృథ్వీలో భాగం కానున్నాయి. అవి.. ఏసీఆర్‌వోఎస్‌ఎస్, ఓ-స్మార్ట్, పీఏసీఈఆర్, ఎస్ఏజీఈ, ఆర్ఈఏసీహెచ్ ఔట్. వాతావరణం, సముద్రంలో సంభవించబోయే విపత్తులను ముందస్తుగా హెచ్చరిస్తుంది ఇది.

### పారిశ్రామిక పార్క్

- ఉత్తర భారతదేశంలో తొలి జీవ సాంకేతిక పారిశ్రామిక పార్కును జమ్మూకశ్మీర్‌లోని కథువాలో ఏర్పాటు చేశారు. శాస్త్రవేత్తలతో పాటు సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు ఇది ప్రయోజనం కలిగించనుంది.

### వాహనాల కొనుగోలుపై నిషేధం

- పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్ రెండు కీలక నిర్ణయాలు తీసుకుంది. 1) 2024, సెప్టెంబర్ 1 నుంచి ప్రభుత్వ కార్యాలయాలు పెట్రోల్, డీజిల్ వాహనాల కొనుగోలుపై నిషేధం 2. సౌర శక్తి ప్లాంట్‌ల నిర్మాణానికి మూడు బిగాల భూమి ఇచ్చిన వారికి రూ. 20,000 చెల్లింపు.

### యోగ్యశ్రీ

- యోగ్యశ్రీ అనే పేరుతో ఒక సమగ్ర సామాజిక సంక్షేమ పథకాన్ని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రారంభించారు. ప్రవేశ, పోటీ పరీక్షలకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ఇది ఉద్దేశించింది.

### ముడి చమురు ఉత్పత్తి

- కృష్ణా గోదావరి (కేజీ) బేసిన్‌లో ముడి చమురు ఉత్పత్తిని ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ ప్రారంభించింది. దీని వల్ల చమురు ఉత్పత్తి 11%, గ్యాస్ ఉత్పత్తి 15% ఆ సంస్థకు పెరగనుంది. ప్రస్తుతం భారత్‌లో ఉత్పత్తి అవుతున్న చమురు, గ్యాస్‌లకు అదనంగా 7% ఉత్పత్తి చేరనుంది.

### గుణోత్సవం

- అసోం ప్రభుత్వం గుణోత్సవం 2024ను ప్రారంభించింది. విద్యార్థుల పురోగతిని అంచనా వేసేందుకు ఇది ఉద్దేశించింది.




### ఏఐ పార్క్

- దేశంలో తొలి కృత్రిమ మేధ (ఏఐ) పార్క్ గుజరాత్ రాష్ట్రంలో ఏర్పాటు కానుంది. రూ.16,000 కోట్లు ఇందుకు వ్యయం చేయనున్నారు. ఈ పార్క్ నిర్మాణానికి గుజరాత్ ప్రభుత్వంతో ఎరోస్ ఇన్వెస్ట్‌మెంట్స్ సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది.

### ప్రసాదం

- భారతదేశ తొలి ఆహార వీధిని 'ప్రసాదం' పేరుతో మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినిలో ప్రారంభించారు. పూర్తి స్థాయిలో ఆరోగ్య ప్రమాణాలు పాటిస్తూ ఇందులో ఆహారాన్ని అందిస్తారు.

### అమృత్ ధరోహర్

- రామ్‌సర్ సైట్ల పరిరక్షణకు అమృత్ ధరోహర్ సామర్థ్య నిర్మాణ పథకాన్ని ఒడిశాలోని భితర్‌కణిక జాతీయ పార్కులో శిక్షణను ప్రారంభించారు. తొలి దశలో ఐదు రామ్‌సర్ సైట్లను గుర్తించారు. అవి.. సుల్తాన్‌పూర్ జాతీయ పార్క్ (హర్యానా), సిర్పూర్ చిత్తడినేల, యశ్వంత్ సాగర్ (మధ్యప్రదేశ్), భితర్‌కణిక జాతీయ పార్క్, చిల్కా సరస్సు (ఒడిశా).

### కొండచరియల మ్యాపింగ్

- కొండ చరియలతో పొంచి ఉన్న ప్రమాదానికి సంబంధించిన మ్యాప్‌ను ఐఐటీ ఢిల్లీ రూపొందించింది. దేశంలోని అన్ని ప్రాంతాలను పరిగణనలోకి తీసుకొని తయారు చేసిన తొలి పటం ఇదే. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా సాయంతో ఇది సాధ్యమయ్యింది. ఆధునిక సాంకేతికతను ఇందుకు వినియోగించారు. ప్రమాద తీవ్రత తెలుసుకొని విపత్తుకు ముందే ప్రజలను రక్షించేందుకు సాధ్యమవుతుంది.

### నియామకాలు

#### బీ ఆర్ గవాయి

- సుప్రీంకోర్టు న్యాయ సేవల కమిటీకి చైర్మన్‌గా బీఆర్ గవాయి నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్నారు.

#### సంజీవ్ అగర్వాల్

- జాతీయ పెట్టుబడులు-మౌలిక సదుపాయాల నిధి సంస్థకు ప్రధాన కార్యనిర్వాహక అధికారిగా సంజీవ్ అగర్వాల్ నియమితులయ్యారు.

#### వికాస్ షీల్

- ఆసియా అభివృద్ధి బ్యాంకుకు కార్యనిర్వాహక డైరెక్టర్‌గా వికాస్ షీల్ నియమితులయ్యారు.

#### కేశవులు

- జాతీయ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా కేశవులు నియమితులయ్యారు.

వి. రాజేంద్ర శర్మ
ఫ్యాకల్టీ
9849212411

